క్లుప్తంగా

వాహనాల ట్యాక్స్ చెల్లించాలి

బేల: ప్రభుత్వ నిబంధనల ప్రకారం వాహనాల ట్యాక్స్ చెల్లించాలని ఆదిలాబాద్ ఆర్టీవో అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ మహేష్ అన్నారు. బుధవారం మండలంలోని జాతీయ రహదారిపై ఉపేనాల, శంకర్‌గూడ, చప్రాల క్రాస్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు.

జిల్లా ఓసీ సంఘం ఎన్నిక

ఆదిలాబాద్‌అర్బన్: జిల్లా పూర్తిస్థాయి ఓసీ సంఘాన్ని ఎన్నుకున్నట్లు జిల్లా కమిటీ అధ్యక్షుడు జనగం సంతోష్ తెలిపారు. గౌరవ అధ్యక్షుడిగా నల్ల నారాయణరెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ముత్యాల రాధకృష్ణ, లీగల్ అడ్వైజర్‌గా వై.సంజయ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా మోహన్‌రావు, భూమారెడ్డి, దీలిప్ కుమార్, దండనాయక్ మహేష్, బాషెట్టి సంతోష్, చిట్యేషి మహేష్, విష్ణు అగర్వాల్, రంగినేని సాగర్‌రావు, తదితరులను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

నార్నూర్: కంటివెలుగు శిబిరాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఎంపీపీ యోగేశ్ అన్నారు. బుధవారం గాదిగూడ మండలంలోని మేడిగూడ గ్రామంలో కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. కంటి పరీక్షలతో పాటు అపరేషన్లు, కళ్లద్దాలు అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైద్యులు సంజయ్, స్నేహ పాల్గొన్నారు.

సైబర్‌నేరాలపై అవగాహన

ఉట్నూర్‌రూరల్: సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఉట్నూర్ ఎస్సై భరత్ సుమన్ అన్నారు. బుధవారం కేబీ కాంప్లెక్స్‌లోని మహిళా గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ హరిత, వైస్ ప్రిన్సిపాల్ గంగామణి, అధ్యాపకులు సాయి లత, గణేశ్, సుధారాణి, సుగుణ, ఎల్లవ్వ, శ్రావణి పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని పిప్పల్‌ధరి గ్రామ పంచాయతీ పరిధిలోని దహిగూడలో టీడబ్ల్యూపీఎస్ పాఠశాలను గిరిజన సంక్షేమ శాఖ ఎస్ఈఆర్పీ నగేష్ బుధవారం తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించి, విద్యార్థులకు ప్రణాళికబద్ధంగా నాణ్యమైన విద్యనందించాలన్నారు. చదువులో వెనుకబడి ఉన్న విద్యార్థులపై దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థులు పాఠశాలకు గైర్హాజరు కాకుండా చూసుకోవాలన్నారు. ఆయన వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆత్రం ఇస్తారి పాల్గొన్నారు.

పన్నులు చెల్లించాలి

తాంసి: ప్రతీ ఇంటితో పాటు వ్యాపారులు, ప్రభుత్వ కార్యాలయాల అధికారులు పన్నులు సకాలంలో చెల్లించాలని డీఎల్‌పీవో ధర్మరాణి కోరారు. బుధవారం మండల కేంద్రంలో పన్నుల వసూల్ ప్రక్రియను పరిశీలించారు. ప్రభుత్వ కార్యాలయాలు తహసీల్దార్, సొసైటీ, ఎంపీడీవో కార్యాలయాల పన్నులను సిబ్బందితో కలిసి వసూలు చేశారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి గంగన్న, సర్పంచ్ కృష్ణ, తదితరులు ఉన్నారు.

జెడ్పీ చైర్మన్‌కు ఆహ్వానం

ఆదిలాబాద్‌అర్బన్: నార్నూర్ మండల కేంద్రంలోని మార్కెట్ కార్యాలయం ఎదురుగా ఈనెల 12న అన్నబావు సాఠే విగ్రహావిష్కరణకు రావాలని జెడ్పీ చైర్మన్ జనార్దన్ రాథోడ్‌ను సభ్యులు బుధవారం ఆహ్వానించారు. సభ్యులు సూర్యకాంత్, నాందేవ్, నర్సింగ్, కాంతారావు, సూర్యవంశీ, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఈ- శ్రమ్ కార్డు తీసుకోవాలి

నేరడిగొండ: ప్రతీ కార్మికుడు ఈ- శ్రమ్ కార్డుతో పాటు ఆయుష్మాన్ భారత్ కార్డు తీసుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గాజంగుల రాజు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈనెల 20న లేబర్ కార్డుల క్యాంపు నిర్వహిస్తున్నందున రూ.20 సభ్యత్వం చెల్లించి కార్డులు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గంగన్న, కార్యదర్శి జి.రమేష్, రాజేశ్వర్, నారాయణ, వెంకటేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఇంద్రవెల్లి: ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. బుధవారం మండలంలోని సకారంతండా, మామిడిగూడ, మారుతిగూడ, డోంగర్‌గాం గ్రామాల్లో పర్యటించారు. ఈసందర్భంగా సీసీరోడ్డు పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు. మాడిగూడ, మారుతిగూడలో పలువురు బీఆర్‌ఎస్‌లో చేరగా.. కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ పోటే శోభాబాయి, పీఏసీఎస్ చైర్మన్ మారుతి డోంగ్రె, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ అంజద్, పీఆర్ డీఈ రమేష్, షేక్ సుఫీయన్, జాదవ్ వసంత్‌రావ్, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

గురు రవిదాస్ జయంతి

ఇచ్చోడ: మండల కేంద్రంలో గురు రవిదాస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. శ్రీ రవిదాస్ సమాజ్‌సేవ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. సర్పంచ్ చౌహాన్ సునీత, ఉప సర్పంచ్ లోక శిరీష్‌రెడ్డి మాట్లాడుతూ.. గురు రవిదాస్ చూపిన మార్గంలో నడవాలన్నారు.

కాన్పు కష్టాలు..


అంకోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

- పట్టణానికి రెఫర్ చేస్తున్న వైద్యులు
- సకాలంలో అందని వైద్య సేవలు
- నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం

ఆదిలాబాద్‌రూరల్: ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ కిట్ పథకాన్ని అమలు చేస్తోంది. దీంతో సర్కారీ దవాఖానాల్లో ప్రసవాలు చేయించుకోవడానికి గర్భిణులు మొగ్గు చూపుతున్నారు. కానీ వైద్యారోగ్య శాఖ అధికారులు గర్భిణులకు మెరుగైన వైద్య సేవలు అందించడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రసవాల కోసం పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లక తప్పడం లేదని పలువురు వాపోతున్నారు.

నియోజకవర్గంలో 5 పీహెచ్‌సీలు..

ఆదిలాబాద్ నియోజకవర్గంలో ఆదిలాబాద్ రూరల్, మావల మండలం కలిపి ఒకటి, బేల మండలంలో రెండు, జైనథ్ మండలంలో రెండు చొప్పున ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీ) ఉన్నాయి. వీటి పరిధిలో మొత్తం 28 సబ్ సెంటర్‌లు ఉన్నాయి. ఒక్కో పీహెచ్‌సీలో సాధారణ ప్రసవాలు చేసేందుకు స్టాఫ్‌నర్సులు, డ్యూటీ వైద్యులను నియమించారు. ప్రతీ నెల గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించి ప్రసవాలు చేయాల్సి ఉంటుంది. నియోజకవర్గంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న స్టాఫ్ నర్సులు, డ్యూటీ వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రసవాల కోసం ఆసుపత్రికి వచ్చే గర్భిణులను వసతులు, వైద్య పరికరాలు లేవనే సాకుతో పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులకు పంపుతున్నారు.

> **ప్రసవాలు చేస్తున్నాం**
>
> తమ పీహెచ్‌సీ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు తెరిచి ఉంటుంది. ఆ సమయంలో ప్రసవాల కోసం వస్తే పీహెచ్‌సీలోనే చేస్తున్నాం. అలాగే కొన్ని సబ్ సెంటర్ పరిధిలోని వారికి ఆదిలాబాద్ రిమ్స్, ఇంద్రవెల్లి ఆసుపత్రి దగ్గర ఉండడంతో వారు అక్కడికి వెళ్తున్నారు. దీంతో టార్గెట్ పూర్తి కాలేకపోతుంది.
>
> – డాక్టర్ రాహుల్, పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్, ఆదిలాబాద్ రూరల్

పీహెచ్‌సీలలో అంతంతే..

రౌండ్ ది క్లాక్ (24 గంటల) కానీ పీహెచ్‌సీలో నెలకు 10 ప్రసవాలు, రౌండ్ ది క్లాక్ పీహెచ్‌సీలో నెలకు 15 నుంచి 20 చొప్పున ప్రసవాలు చేయాలని ఆదేశాలు ఉన్నాయి. అయితే అంకోలి పీహెచ్‌సీ పరిధిలో 2022 ఏప్రిల్ నుంచి ఫిబ్రవరి 2023 వరకు కేవలం నెలకు 10 ప్రసవాలు అనుకున్న 110 ప్రసవాలు జరిగాలి కానీ 35 మాత్రమే జరిగాయి. జైనథ్ మండలం గిమ్మ పీహెచ్‌సీలో 20, జైనథ్ మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో 15, బేల రౌండ్ ది క్లాక్ పీహెచ్‌సీలో 169 మాత్రమే ప్రసవాలు జరిగాయి.

రక్తం తక్కువ, బీపీ ఎక్కువ సాకుతో..

గర్భిణులను వారం ముందుగానే ఆసుపత్రుల్లో చేర్చుకొని, వైద్య పరీక్షలు చేసి వారికి సాధారణ ప్రసవాలు చేయాలని ఉన్నతాధికారుల ఆదేశాలు ఉన్నాయి. అయితే కొంత మంది వైద్యాధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రసవ సమయంలో రక్తం తక్కువగా ఉందని, బీపీ ఎక్కువగా ఉందని పట్టణ ఆసుపత్రులకు వెళ్లాలని సూచిస్తున్నారు. దీంతో గర్భిణులకు తిప్పలు తప్పడం లేదు.

ఎన్నికలప్పుడే సంక్షేమం గుర్తుకొస్తుంది


ప్రజలతో మాట్లాడుతున్న సాజిద్‌ఖాన్

- డీసీసీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్

ఆదిలాబాద్‌అర్బన్: కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వాలకు ఎన్నికలప్పుడే సంక్షేమం గుర్తుకొస్తుందని డీసీసీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్ అన్నారు. ఆ రెండు పార్టీలపై ప్రజల్లో వ్యతిరేకత ఉందన్నారు. బుధవారం హాథ్‌సే హాథ్ జోడో యాత్రలో భాగంగా పట్టణంలోని దుర్గానగర్‌లో పర్యటించారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో కాంగ్రెస్ హయాంలోనే దుర్గానగర్‌లో ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలం ఇచ్చి, ఇందిరమ్మ ఇళ్లు కట్టి ఇచ్చామన్నారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, నాయకులు ఆనంద్‌రావు, మోతీరాం, గోవర్ధన్‌రెడ్డి, సంజీవ్‌రెడ్డి, చంద్రశేఖర్, రాములు, కవిత, వర్ష, రఘు, షమీర్ పాల్గొన్నారు.

'అసత్య ప్రచారం చేస్తే ఊరుకోం'

జైనథ్: ఎమ్మెల్యే జోగు రామన్నపై అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకోమని జైనథ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వేణుగోపాల్ యాదవ్ హెచ్చరించారు. మండల కేంద్రంలో బుధవారం మాట్లాడారు. ఇటీవల లాండసాంగ్విలో నిర్వహించిన ధర్నా సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. రాజకీయ లబ్ధికోసమే ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, క్యాతం శివప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలి


రాస్తారోకో చేస్తున్న పారిశుధ్య కార్మికులు

ఇచ్చోడ: పారిశుధ్య కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ.. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. కార్మిక సంఘం నాయకులు రాజేశ్వర్ మాట్లాడుతూ.. ఇచ్చోడ పంచాయతీలో పరిధిలోని కార్మికులకు నాలుగు నెలల నుంచి వేతనాలు ఇవ్వడం లేదన్నారు. ప్రతీ నెల రూ. 25 వేల వేతనం చెల్లించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు భూమారెడ్డి, మహ్మద్, యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

అనాథ శవానికి అంత్యక్రియలు

ఎదులాపురం: పట్టణానికి చెందిన మానవ సేవే మాధవసేవ సమితి, బెస్ట్ ఫ్రెండ్స్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీల సభ్యులు బుధవారం అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించారు. రైల్వే స్టేషన్‌లో భిక్షాటన చేసే వృద్ధురాలు గత నెల 25న స్టేషన్ సమీపంలో మృతి చెందింది. దీంతో మృతదేహాన్ని రిమ్స్ మార్చురీకి తరలించారు. టుటౌన్ పోలీసులు సభ్యులకు సమాచారం అందించడంతో బుధవారం స్థానిక తిర్పెల్లి శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. ఇందులో సభ్యులు శ్రీనివాస్, చిందం దేవిదాస్, అబ్దుల్ అజీజ్, శంకర్, దమ్మకీర్తి, ప్రహ్లాద్, కాటి కాపరి మహేశ్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

పరామర్శ

బోథ్: మండలంలోని సొనాల గ్రామానికి చెందిన తుల భోజాబాయి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా.. బుధవారం తెలంగాణ అధ్యాపకుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బీజేపీ నాయకులు ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగట్టాలి

బోథ్: కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేఖ విధానాలను ఎండగట్టాలని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. గ్యాస్ సిలిండర్ ధరను పెంచడంతో గురువారం మీడియా సమావేశాలు ఏర్పాటు చేసి నిరసన తెలిపాలని, 3న మండల కేంద్రాల్లో మహిళలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

భూమిపూజ

ఇచ్చోడ: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ప్రహరీ నిర్మాణానికి బుధవారం భూమిపూజ చేశారు. మనఊరు.. మనబడిలో భాగంగా రూ. 18 లక్షలు మంజూరైనట్లు ఎంపీడీవో రాంప్రసాద్ తెలిపారు. త్వరలో పనులు ప్రారంభించి పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమణరెడ్డి, సర్పంచ్ సునీత, ఉప సర్పంచ్ శిరీష్‌రెడ్డి, ఎంపీటీసీ శివకుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు

నేరడిగొండ: మండలంలోని వడూర్‌లో గురువారం నుంచి హన్‌మాన్ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. మూడు రోజుల పాటు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

పౌష్టికాహారం అందేలా చూడాలి

నేరడిగొండ: గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారం అందేలా చూడాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంజుల సూచించారు. బుధవారం మండలంలోని వడూర్ రైతు వేదికలో అంగన్‌వాడీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. సమయపాలన పాటించాలన్నారు. అంగన్‌వాడీలకు వచ్చే చిన్నారుల సంఖ్యను పెంచాలన్నారు.

డైరీ ఆవిష్కరణ

కైలాస్‌నగర్: సహకారశాఖ నాన్ గజిటేడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో 2023 డైరీని జిల్లా సహకారశాఖాధికారి శ్రీనివాస్‌రావు బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు అశోక్, నవీన్ కుమార్, విక్రాంత్, రాథోడ్ బిక్కు పాల్గొన్నారు.

యువకుడి రక్తదానం

ఆదిలాబాద్‌అర్బన్: బేల మండలం పొనాల గ్రామానికి చెందిన బాలిక కుమ్ర రాణి రక్తహీనతతో బాధపడుతూ.. ఆదిలాబాద్‌లోని రిమ్స్‌లో గత కొన్ని రోజులుగా చికిత్స పొందుతోంది. బుధవారం వైద్యులు బాలికకు ఏబీ పాజిటివ్ రక్తం కావాలని సూచించడంతో మహారాష్ట్రలోని ఝరి మండలం కమ్రెల్లి గ్రామానికి చెందిన యువకుడు రాజు రక్తదానం చేశాడు. యువకుడిని యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్ రెడ్డి, కుటుంబసభ్యులు అభినందించారు.

మొక్కలను రక్షించండి



బజార్‌హత్నూర్: మండలంలోని పిప్రి, గిర్నూర్, బజార్‌హత్నూర్, కొలారి గ్రామ పంచాయతీల పరిధిలో ఇచ్చోడ, సొనాల రోడ్డుకు ఇరువైపులా నాటిన హరితహారం మొక్కలు పశువులకు మేతగా మారుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యంతో మొక్కలకు రక్షణ కరువైంది. అధికారులు స్పందించి ట్రీగార్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

- సంబంధిత అధికారి: మహేందర్, ఎంపీవో, బజార్‌హత్నూర్, ఫోన్: 96030 67148

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి


అవగాహన కల్పిస్తున్న లావణ్య

ఎదులాపురం: మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని సఖీ కేంద్రం సైకో సోషల్ కౌన్సెలర్ లావణ్య అన్నారు. బుధవారం పట్టణంలోని రాంనగర్ మూడో అంగన్‌వాడీ కేంద్రంలో మహిళలకు డిజిటల్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ఫర్ జెండర్ ఈక్వాలిటీ అనే అంశంపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ.. సాంకేతికను అందిపుచ్చుకుంటూ ఆర్థికంగా ఎదగాలన్నారు. అనంతరం సఖీ కేంద్రం ద్వారా అందిస్తున్న కౌన్సెలింగ్, న్యాయ సహాయం, వైద్య, పోలీసు, తాత్కాలిక వసతి గురించి వివరించారు. అత్యవసర సమయంలో 181, 1098, 100, 14567 ఫోన్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఆయా తహిసిన్, సిబ్బంది లీగల్ కౌన్సెలర్ సంఘమిత్ర, మహిళలు పాల్గొన్నారు.

తలమడుగు: సఖీ కేంద్రం సేవలు సద్వినియోగం చేసుకోవాలని సఖీ కేంద్ర అడ్మినిస్ట్రేటీవ్ సరస్వతి అన్నారు. బుధవారం మండలంలోని సుంకిడి గ్రామంలో జెడ్పీ పాఠశాలలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం పురస్కరించుకొని అవగాహన సదస్సు నిర్వహించారు. సఖీ కేంద్రానికి వచ్చే బాధితుల వివరాలను గ్యోపంగా ఉంచడం జరుగుతుందన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మహేందర్ యాదవ్, హెచ్ఎం సులోచన, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

నర్సరీల నిర్వహణపై దృష్టి సారించాలి


నర్సరీని పరిశీలిస్తున్న డీఆర్‌డీవో కిషన్

నార్నూర్: గ్రామాల్లో నిర్వహిస్తున్న నర్సరీల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని డీఆర్‌డీవో కిషన్ అన్నారు. బుధవారం గాదిగూడ మండలంలోని పర్సువాడ(కె), డాబా (కె), సావురి గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీలను ఏపీడీ సిద్దికి, రాథోడ్ రవీందర్‌లతో కలిసి పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, టీఏలు, ఎఫ్ఏలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నర్సరీల నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతీ కూలీకి పని కల్పించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సాయిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కందకాల పనుల పరిశీలన

బేల: మండలంలోని తోయగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని పొలయితండాలో ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న కందకాలను బుధవారం డీఆర్‌డీవో కిషన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూలీలకు సులభంగా పనులు చేసేందుకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట అదనపు పీడీ రవీందర్, ఏపీడీ సిద్ధిక్, ఏపీవో శ్యాముల్, తదితరులు ఉన్నారు.

'హామీలను విస్మరించిన ఎమ్మెల్యే'



మాట్లాడుతున్న కొడప సోనేరావు

ఆదిలాబాద్: ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఎమ్మెల్యే జోగు రామన్న విస్మరించారని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కొడప సోనేరావు ఆరోపించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. ప్రజా సమస్యలు పరిష్కరించాలని బీజేపీ నాయకుడు కంది శ్రీనివాస్‌రెడ్డి బీఆర్‌ఎస్ నాయకులను ప్రశ్నిస్తే అసభ్య పదజాలంతో దూషించడం సరికాదన్నారు. ఆయనకు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకపోతున్నారని మండిపడ్డారు. సమావేశంలో బీజేపీ నాయకులు వెంకటేష్ బోయర్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని నిరసన


నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ టీచర్లు

నార్నూర్: అంగన్‌వాడీ టీచర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం మండల కేంద్రంలోని ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ టీచర్లు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ అనుబంధ అంగన్‌వాడీ టీచర్ల సంఘం నాయకురాలు పంచశీల, జాదవ్ సుభద్రలు మాట్లాడుతూ.. ఉద్యోగ విరమణ సమయంలో రూ. 5 లక్షలు, హెల్పర్లకు రూ. 3 లక్షలు ఇవ్వాలన్నారు. మొత్తం 20 డిమాండ్లు నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో గాదిగూడ, నార్నూర్ మండలాలకు చెందిన 150 మంది అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

నిరంతర సాధనతోనే విజయం


ఆదిలాబాద్: పోటీలు ప్రారంభిస్తున్న డీఎస్పీ ఉమేందర్

ఆదిలాబాద్: నిరంతర సాధనతోనే విజయం సాధించవచ్చని డీఎస్పీ ఉమేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో బుధవారం గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాల డివిజనల్ స్థాయి పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడల్లో రాణిస్తే ఎన్నో అవకాశాలను అందిపుచ్చుకోవచ్చన్నారు. ఓటమికి నిరాశ చెందకుండా గెలుపు కోసం పోరాడాలన్నారు.విద్యార్థులు నిఖత్ జరీన్ వంటి క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకొని చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. అదే విధంగా చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన క్రీడల అధికారి పార్థసారథి, ఏటీడబ్ల్యూవో నిహారిక, పీఈటీలు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం

తలమడుగు: క్రీడలతోనే స్నేహభావం పెంపొందుతుందని జెడ్పీటీసీ గోక గణేశ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పల్లి (బి) గ్రామస్తుల ఆధ్వర్యంలో అంతర్‌రాష్ట్ర వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. యువత అన్ని రంగాల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రమేష్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలు ప్రారంభం


బేల: కబడ్డీ ఆడుతున్న రావుత్ మనోహర్

బేల: మండలంలోని జూనోని గ్రామంలో జైక్రాంతి.జైజ్యోతి, కుమురం భీం యూత్ ఆధ్వర్యంలో బుధవారం కబడ్డీ పోటీలు నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రావుత్ మనోహర్ హాజరై ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. క్రీడల ద్వారా స్నేహభావం, పోటీతత్వం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వాడయి వివేక్, బీఆర్‌ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఠాక్రే గంభీర్, సతీష్‌పవార్, తన్వీర్‌ఖాన్, గోడం సునీల్, బెదుర్‌కార్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

నేరడిగొండ: యువత క్రీడల్లో రాణించాలని పీఏసీఎస్ చైర్మన్ సాబ్లే కిషోర్ సింగ్ అన్నారు. బుధవారం మండలంలోని లింగట్లలో నిర్వహించిన మండలస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. దేశ అభివృద్ధిలో యువత పాత్ర ఎంతో కీలకమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సాబ్లే స్వర్ణాంజలి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ నానక్‌సింగ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్యేపై ఆరోపణలు సరికాదు'

ఉట్నూర్‌రూరల్: నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్న ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్‌పై ఆరోపణలు సరికాదని ఎంపీపీ జైవంత్‌రావు, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సీతారాం అన్నారు. బుధవారం స్థానిక ప్రెస్‌భవన్లో మాట్లాడారు. గిరిజన గ్రామాలకు బీటీ రోడ్లు, వంతెనలు నిర్మించారని తెలిపారు. టీజీవో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్యాంనాయక్‌పై వస్తున్న ఆరోపణల్లో నిజం లేదన్నారు. కార్యక్రమంలో నాయకులు అజీమొద్దిన్, పోషన్న, అన్సారి, ఆశన్న, బాజీరావ్, ధర్మునాయక్, వెంకటేశ్, లక్ష్మిపతి, స్వామి పాల్గొన్నారు.